# INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM

TELUGU SUMMATIVE TEST -I SEPTEMBER -2015

MIDDLE SCHOOL

**CLASS-VII** **Marks: 90**

**Time: 3 hours**

**INSTRUCTIONS:**

**1. Read the paper thoroughly before answering the questions.**

**2. Re-check the paper before submitting.**

**3. Write all answers in answer sheet.**

I. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదాలకు అర్థములు వ్రాయుము.(Any 5 meanings) 1x5 = 5

ఎ)సంచయము = బి) గ్రాసము = సి) నానుడి = డి) శంఖుస్థాపన

ఇ)లోభి = ఎఫ్) జలాశయం = జి)ప్రసిద్ధమైన = హెచ్) ఆదికవి

II. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదాలకు ఇతర వచనాలు వ్రాయుము.(Any 5 plurals) 1x5=5

ఎ)అడవి బి) యాత్ర సి) సాధనము డి) బాణము

ఇ) వేటగాడు ఎఫ్)బిరుదు జి)కవి హెచ్)సందర్శకుడు

III. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదములను సొంత వాక్యములలో ఉపయోగించుము. 1x5 = 5

(Any 5 frame sentences)

ఎ) మనోహరం బి) ఉచ్చుపెట్టుట సి) సంరక్షణ డి) ప్రయోజనం

ఇ) భోగము ఎఫ్) జలాశయం జి) గ్రాసము హెచ్) నానుడి

IV.ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము. 1x5 = 5

(Write any 5 opposites)

ఎ) సమర్థుడు X బి) జాగ్రత్త X సి) ప్రసన్నము X డి) ఎత్తుX

ఇ) శాశ్వతము X ఎఫ్) కోపము X జి) జయముX హెచ్)కుడి X

V. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములు విడదీసి వ్రాయుము. 1x4 = 4

ఎ) శతాబ్ది బి) నిర్వచనోత్తర రామాయణము సి) పరమేశ్వరుడు డి) అద్దంకి సేలిన

ఇ) కవీశ్వరుడు

VI. ఈ క్రింద ఇచ్చిన పదములలోని సరియైన పదాన్ని గుర్తించి వ్రాయుము ½X8=4

| | | |
|---|---|---|
| ఎ) సహిత్యరంగము | సాహితరంగము | సాహిత్యరంగము |
| బి) వృతాంతము | వృత్తంతము | వృత్తాంతము |
| సి) ఆంధ్రశబ్దచింతామణి | ఆంధ్రశబ్దచింతమణి | ఆంధశబ్దచింతామణి |
| డి) వన్యమృగసంరక్షణ | వన్యమగసంరక్షణ | వన్యమృగసంరక్షన |
| ఇ)శాశ్వతమనది | శశ్వతమైనది | శాశ్వతమైనది |
| ఎఫ్)భోగత్యాగములు | బోగత్యాగములు | భోగతాగములు |
| జి)ఆనిముత్యములు | ఆణిముత్యములు . | ఆణిముతములు |
| హెచ్)పెదవ్యాసుడు | పేదవ్యాసుడు | పేదవ్యసుడు |

VII. ఈ క్రింది ఖాళీలను సరియైన జవాబులతో పూరింపుము.(Choose correct answer) ½X6=3

1. ఉప్పుకప్పురంబు యొక్క రుచి ఇలా ఉంటుంది___________.

   ఎ) ఒకేరకంగా బి)వేరువేరుగా సి)తియ్యగ

2. ఎక్కడ అధికులమనరాదు ___________.

   ఎ) అనువైన చోట బి) తెలిసిన చోట సి)అనువుగాని చోట

3. ఉప్పుకప్పురంబు ఒకేపోలిక గలవి___________.

   ఎ) పచ్చగ బి)ఎఱ్ఱగ సి)తెల్లగ

4. అనువు గాని చోట మనము ఇట్లు పలుకరాదు.___________ .

   ఎ)సమానులమని బి) అధికులమని సి)లేనివారమని

5. తండ్రికి ఇట్టి కుమారుడు చనిపోయిన వానితో సమానము___________.

   ఎ) దయగలవాడు బి)దయలేనివాడు సి)ప్రేమ గలవాడు

6. కొండ అద్దమందు ఇలా ఉంటుంది ______________.

   ఎ) పెద్దదిగా బి)సన్నగ సి)కొంచమై

VIII. ఈ క్రింది పదములు ఏ పురుషమునకు చెందినవో వ్రాయుము. ½X6=3

| | | |
|---|---|---|
| ఎ) వచ్చితిని | బి) ఆడుకొనుచుండిరి | సి)పోయినది |
| డి) వ్రాసితిమి | ఇ)మాట్లాడుచున్నాను | ఎఫ్) భోజనము చేసితిరి |

IX. ఈ క్రింది వానిని జతపరచుము.( Match the following) ½X6=3

| | |
|---|---|
| ఎ)సాగర్ ఆనకట్టకు ఇరుపైపుల | 1. ఎత్తుప్రాంతమునుండి నీరు క్రింది జాలువారడం |
| బి)ఆనకట్ట | 2. భోగత్యాగములకు వినియోగించ వలెను |
| సి)అనువాదము | 3. రెండు జలవిద్యుత్ కేంద్రములు కలవు. |
| డి)సాగునీరు | 4.ప్రవహించే నదికి అడ్డంగా కట్టె నిర్మాణం |
| ఇ)జలపాతం | 5. వ్యవసాయము కొరకు అందించు నీరు |
| ఎఫ్)ప్రతివాడు తన డబ్బును | 6. ఒక భాష నుండి ఇంకొక భాషలోకి మార్చుట. |

X. ఈ క్రింది ఖాళీలను సరియైన జవాబులతో పూరింపుము. 1X8=8

ఎ) పంది తన తలతో కొట్టగా________________ చనిపోయెను.

బి)కవిత్రయమనగా ____________ కవులు.

సి) నాగర్జునసాగర్ ________________ జిల్లాలో కలదు.

డి) నాగర్జునసాగర్ మధ్యలో విశాలమైన,ఏత్తైన ________________ కొండ కలదు.

ఇ) ఒక పట్టణములో _____________ను వ్యాధుడు ఉండెను.

ఎఫ్) సంచయమనగా ఎక్కువ ______________ పెట్టుట.

జి) సంపద ______________ మైనదిగాదు.

హెచ్)వ్యాధుడు అడవిలో ____________________ పెట్టి చూచు చుండెను.

XI. ఈ పదములు ఏ లింగములో తెలుపుము.(Write gender of the words) ½X8=4

| | | | |
|---|---|---|---|
| ఎ) ఉపాధ్యాయుడు | బి)ఆవు | సి) చెట్టు | డి) కవి |
| ఇ)భక్తుడు | ఎఫ్) ఎద్దు | జి) రాజు | హెచ్)మూర్ఖురాలు |

XII. ఈ క్రింది పదాలు ఏ వచనాలో గుర్తించండి. (Write ఏకవచనము or బహువచనము) ½X8=4

| | | | |
|---|---|---|---|
| ఎ) పుస్తకము | బి) బల్ల | సి) వ్యాపారులు | డి) నది |
| ఇ) కాల్వలు | ఎఫ్) ఉపాధ్యాయుడు | జి) బాణము | హెచ్)కవులు |

XIII. ఈ క్రింది వాక్యములను చదివి తప్పు or ఒప్పొ వ్రాయుము ½X8=4

ఎ) సాగర్ జలాశయం పూర్తిగా గుంటూరులో కలదు.

బి) కవిత్రయము నందు మొదటివాడు తిక్కన.

సి) నందికొండకు బస్సులో వెళతారు.

డి) నన్నయ పదమూడవ శతాబ్ధికి చెందినవాడు.

ఇ) సంస్కృత భారత కర్త వేదవ్యాసుడు.

ఎఫ్) ఎఱ్ఱప్రగడ అరణ్యపర్వము రచించెను.

జి) నందికొండ సాగర్ మధ్యలో కలదు.

హెచ్) నిర్వచనోత్తర రామాయణము నన్నయ కృతి.

XIV. ఈ క్రింద ఇచ్చిన విషయములలో ఒకదాని గురించి వ్రాయండి. 1X5=5

1.వార్తపత్రికలు 2.గ్రంధాలయము 3. నాకు నచ్చిన పుస్తకము

XV. ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యములో వ్రాయుము. 1X6=6

1.భారతమును సంస్కృతములో ఎవరు వ్రాసారు?

2.నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధమైన ఆనకట్ట ఏది?

3.కవిత్రయం అని ఎవరిని అంటారు?

4.సంపద ఎటువంటిది?

5.సాగర్ ఆనకట్ట ఎత్తు ఎంత?

6. మృగయుడికి ఇంకొక రెండు పేర్లు వ్రాయుము?

XV. ఈ క్రింది ప్రశ్నలకు రెండు వాక్యములో వ్రాయుము. (Any 4 questions) 2X4=8

1. ఏకవచనము అనగానేమి? ఉదాహరణలు వ్రాయుము?

2.నాగార్జునసాగర్ కుడికాలువ గురించి వ్రాయుము?

3. లోభి ఎటువంటి వాడు ?

4.తిక్కన ఎవరి ఆస్థాన కవి? అతనికి గల బిరుదములేవి?

5.నాగార్జున సాగర్ ఎచ్చట నిర్మించారు ?

6.నన్నయ ఎవరి ఆస్థాన కవి? అతనికి గల బిరుదములేవి?

XVI. ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 1x8=8

నర్మదా నది తీరాన ఒక చెట్టుపై ఒక కాకి కుటుంబం నివసిస్తోంది.అది,భార్య,పిల్లలు అక్కడ హాయిగా ఉంటున్నాయి. కాని ఆ చెట్టు క్రింద ఒక పుట్ట ఉంది. ఆ పుట్టలో ఒక పాము ఉంది.కాకి దంపతులు ఆహారాన్వేషణకు వేళ్ళగానే ఆ పాము నెమ్మదిగా చెట్టుపైకి ఎక్కి కాకి పెట్టే గుడ్లను తినివేస్తోంది. ఆ పాము నుండి తమ గ్రుడ్లను ఎలా కాపడుకోవాలా అని ఆలోచించాయి. వాటికి ఉపాయమేమి తట్టలేదు.

చివరకు కాకి తన స్నేహితుడైన ఎలుకను ఒక ఉపాయం చెప్పమంది.ఎలుక ఆలోచించి ఒక ఉపాయం చెప్పింది.మరునాడు కాకి ఆ రాజ్యం రాజుగారి అంతపురంలోకి వెళ్లింది.అక్కడ ఒక కొలనులో రాణిగారు,ఆమె స్నేహితురాళ్ళు స్నానం చేస్తున్నారు. వారు తమ అభరణాలు,బట్టలు గట్టున పెట్టారు.కాకి వారందరూ చూస్తుండగా ఒక ముత్యాలహారం ముక్కున కరచుకొని ఎగిరింది.

"కాకి ముత్యాలహారం ముక్కున పట్టుకొని ఎగిరి పోతోంది.పట్టుకోండి"అని రాణిగారు బయట కాపలాకాస్తున్న భటులను ఆజ్ఞాపించారు.భటులు కాకిని అనుసరించసాగారు.ఆకాశంలో కాకి ఎటు తిరిగితే అటు,దాని వెంట భటులు నేలపై పరుగు పెడుతున్నారు.కాకి ఎగురుకుంటూ వెళ్ళి తనగూడువున్న చెట్టుపై వ్రాలింది.భటులు చెట్టు క్రింద నిలచి,పైకి చూస్తూ కాకిని అదలిస్తున్నారు.అప్పుడు కాకి వొడుపుగా ఆ ముత్యాలహారన్ని చెట్టు క్రింద పుట్టలో పడేటట్లు వదిలింది.

ఆ హారం పుట్టలో పడిపోవడం చూసిన రాజభటులు పుట్టను త్రవ్వసాగారు.కొంత త్రవ్వేసరికి పాము బయటకు వచ్చింది.భటులు దానిని కర్రతో బాది చంపారు.తర్వాత మరి కొంత లోతు త్రవ్వగానే పట్టలో ముత్యాలహారం కనిపించింది. భటులు దానిని తీసుకువెళ్ళి రాణిగారికి ఇచ్చారు.

కాకి తన కుటుంబానికి శత్రువైన పామును ఇలా అపాయం లేని ఉపాయంతో సులభంగా చంపగలిగింది. అందుచేత ఉపాయాన్ని మించిన తరుణోపాయంలేదు.

1. కాకి కుటుంబం ఎక్కడ నివసిస్తోంది?

2. చెట్టు క్రింద ఏమి ఉంది ?

3. ఆ పుట్టలో ఏమి ఉంది ?

4. కాకి ఎవరిని ఉపాయం చెప్పమని అడిగింది?

5. రాణిగారు,ఆమె స్నేహితురాళ్ళు ఎక్కడ స్నానం చేస్తున్నారు?

6. కాకిని ఎవరు అనుసరించసాగారు?

7. కాకి వొడుపుగా ఆ ముత్యాలహారన్ని ఎక్కడ వదిలింది?

8. కాకి తన కుటుంబానికి శత్రువైన పాముని ఎలా చంపగలిగింది?

XVII.ఈక్రింది వానిలో ఏవైన రెండు ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యములలోసమాధానమువ్రాయుము

(Write any 2) 3x2=6

1. నాగార్జున సాగర్ కు ఆపేరు ఎందుకు వచ్చినది?

2.వ్యాధుడు ఎట్లు చనిపోయెను?

3.నంది కొండ ఎచ్చటకలదు? దాని గురించి వ్రాయుము?

GOOD LUCK